ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

వైరా టౌన్, అక్టోబర్ 29: ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కెవి.శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గం లోని ఐదు మండలాల ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సమన్వయంతో, సక్రమంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు.

బంగారం చోరీ

వైరా టౌన్, అక్టోబర్ 29: వైరా బస్టాండ్‌లో 14 తులాల బంగారం చోరీ అయింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఏపీలోని ఎన్‌టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగంచిప్రోలు గ్రామస్తురాలు మండలం సీతామహాలక్ష్మి, వైరా మండలంలో ఆదివారం శుభకార్యానికి హాజరయ్యారు. ఇంటికి వెళ్లేందుకు వైరా బస్టాండ్ వద్ద జగ్గయ్యపేట బస్సు ఎక్కారు. ఆ తర్వాత ఆమె తన బ్యాగును చూసుకుంటే.. అందులోని 14 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. బస్సు ఎక్కుతున్నప్పుడే చోరీ అయినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు విచారణ చేపట్టారు.

నగదు, మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నజర్

వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై వెంకటకృష్ణ

ఖమ్మం రూరల్, అక్టోబర్ 29: నగదు, మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో వెంకటకృష్ణ తెలిపారు. ఖమ్మం రూరల్ మండల కేంద్రం నుంచి మహబూబాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో ఆదివారం ఎస్సై సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేశారు. అటువైపుగా వెళుతున్న ప్రతి వాహనాన్నీ క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన జాతీయ రహదారుల నుంచి మొదలుకొని గ్రామాలకు వెళ్లే ప్రతి వాహనాన్నీ తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. మండల కేంద్రంలోని గోదాముల్లోనూ సోదాలు చేస్తున్నామన్నారు. రూ.50 వేలకు పైబడి నగదును తీసుకెళ్లే వారు దాని ఆధారాలను చూపించాలని సూచించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందును ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

'పేద విద్యార్థులకు చేయూత అభినందనీయం'

విద్యార్థులకు చెక్కును అందిస్తున్న డీఈవో సోమశేఖరశర్మ

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 29: చదువుకు పేదరికం అడ్డుకాకుడదనే అనే ఆశయంతో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనందిస్తుండడం అభినందనీయమని డీఈవో సోమశేఖరశర్మ పేర్కొన్నారు. ఐఐఐటీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక సాయం అందించే అంశంలో భాగంగా పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంస్థ సమకూర్చిన నగదుకు సంబంధించిన రూ.1.15 లక్షల విలువైన చెక్కులను సంస్థ బాధ్యుల సమక్షంలో పేద విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు యలమద్ది వెంకటేశ్వర్లు, మోతుకూరి మధు, డాక్టర్ వైవీడీ నాగేశ్వరరావు, కొంగర పురుషోత్తం, త్రిపురనేని జానకిబోస్, ఆళ్ల వెంకట్రావ్, డాక్టర్ చావా సత్యప్రసాద్, తాతా రాఘవయ్య, వై.హరినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వైరా టౌన్: 14వ వార్డు సభలో మాట్లాడుతున్న మదన్‌లాల్

కారేపల్లి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ వస్తే.. కరెంటు కష్టాలు

వైరా టౌన్, అక్టోబర్ 29: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు తప్పవని వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ హెచ్చరించారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. వైరా 14వ వార్డులోని ఇందిరానగర్ కాలనీలో ఆదివారం కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మదన్‌లాల్ మాట్లాడారు. వైరా నియోజకవర్గంలోని వైరా, కొణిజర్ల మండలాల్లో అత్యధికంగా దళితులు ఉన్నారని అన్నారు. ఈ రెండు మండలాలకు దళితబంధు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, నాయకులు పమ్మి తిరుమలరావు, మాదినేని దుర్గాప్రసాద్, మాచర్ల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మదన్‌లాల్‌ను గెలిపించాలని విస్తృత ప్రచారం

కొణిజర్ల, అక్టోబర్ 29: బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు-నాయకులు ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పోట్ల శ్రీనివాసరావు, శీలం కవిత తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి, అక్టోబర్ 29: మండలంలో ఆదివారం నాయకులు-ప్రజాప్రతినిధులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మాలోత్ శకుంతల, వాంకుడోత్ జగన్, పెద్దబోయిన ఉమాశంకర్, రావూరి శ్రీనివాసరావు, హన్మకొండ రమేష్, ఉన్నం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైరా రూరల్, అక్టోబర్ 29: వైరా మండలం దాచాపురం గ్రామంలో సొసైటీ డైరెక్టర్ అయిలూరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గూడూరు రామశేషిరెడ్డి, ముక్కర పుల్లారెడ్డి, చెన్నారెడ్డి, వేల్పుల వెంకట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. పాలడుగు గ్రామంలో జరిగిన ప్రచారంలో ఉప సర్పంచ్ గుండెపోగు జాన్, నాయకులు ఆరేపల్లి సీతారాములు, రాయల కిరణ్, పుల్లారావు, హుస్సేన్, మోదుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైరా రూరల్, అక్టోబర్ 29: ఆదివారం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వెళ్తున్న ఎంపీ నామా నాగేశ్వరరావు.. మార్గమధ్యలో వైరా మండల స్టేజి పినపాక వద్ద ఆదర్శ రైతు తన్నీరు గోపాలరావును పలకరించారు. మదన్‌లాల్‌కు మద్దతు తెలపాలని కోరారు.

వైరా రూరల్, అక్టోబర్ 29: మండలంలోని సిరిపురం గ్రామంలో బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. పార్టీకి అత్యధిక ఓట్లు పడేలా అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించింది. పార్టీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు కామినేని శ్రీనివాసరావు, మట్టూరు సత్యనారాయణ, పుచ్చకాయల బాబు, గుంటుపల్లి ముఖేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

మృతులకు నివాళి

కారేపల్లి,అక్టోబర్ 29: స్థానిక భరత్‌నగర్ కాలనీకి చెందిన సుతారి మేస్త్రీ చెవుల నాగేశ్వరరావు(52) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతదేహాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, నాయకులు జడల వసంత, షేక్ గౌసుద్దీన్, ఆదెర్ల రాములు, మణికొండ నాగేశ్వరరావు, చెవుల చందు తదితరులు పాల్గొన్నారు.

వైరా టౌన్, అక్టోబర్ 29: పట్టణంలోని 11వ వార్డు సోమవరం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు కాంపల్లి వెంకట్(58) గుండెపోటుతో మృతిచెందారు. మృతదేహాన్ని బానోత్ మదన్‌లాల్ సందర్శించి నివాళి అర్పించారు. వెంకట్ కుటుంబీకులను ఓదార్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ స భ్యుడు కట్టా కృష్ణార్జున్‌రావు, ఏఎంసీ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, నాయకులు భూమాత కృష్ణమూర్తి, కాపా మురళీకృష్ణ, వనమా విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: సింగరాయపాలెంలో ప్రచారం

వైరా రూరల్: పాలడుగులో ప్రచారం

కొణిజర్ల: సాలెబంజరలో ప్రచారం

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల ఎంపికలు

ఎంపికైన క్రీడాకారులు

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 29: ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్-17 నెట్‌బాల్ రాష్ట్రస్థాయి జట్ల ఎంపికలను జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం నిర్వహించారు. ఖమ్మంలో నిర్వహించే పోటీలకు బాలురు, బాలికలు జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శిక్షణ ఇవ్వనున్నారు. వీరితోపాటు జూడో జట్లను కూడా ఎంపిక చేశారు. ఈ పోటీలు వరంగల్‌లో, ఉషా పోటీలు తొర్రూరులో ఈ నెల 30 నుంచి జరగనున్నట్లు క్రీడల కార్యదర్శి నరసింహారావు తెలిపారు.

నేడు ఐదు గ్రామాల్లో కందాళ పర్యటన

కూసుమంచి (నేలకొండపల్లి), అక్టోబర్ 29: బీఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి సోమవారం నేలకొండపల్లి మండలంలోని ఐదు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గువ్వలగూడెం, ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కొరట్లగూడెం, అమ్మగూడెం సభల్లో మాట్లాడుతారని చెప్పారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పుతున్న బచ్చు విజయ్‌కుమార్

రఘునాథపాలెం, అక్టోబర్ 29: ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం 3వ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుడు కొణకంచి వరప్రసాద్ ఆధ్వర్యంలో డివిజన్ యువకులు పెద్దసంఖ్యలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి అజయ్‌లకు ఈసారి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. మంత్రి అజయ్‌కుమార్ కృషితోనే ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి సాధించిందని అన్నారు. మంత్రి అజయ్ కుమారుడు పువ్వాడ నరేన్‌రాజ్, కాట్రాల శ్రీరాములు, ఆకుల వెంకటేశ్వర్లు, పురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు. పార్టీలోకి చేరిన వారిలో వేముల నర్సయ్య, నాగరాజు, రాంబాబు, రామకృష్ణ, చింతల వీరభద్రం, వెంకటేశ్వర్లు, సతీశ్, వెంకట్రావు, నరేందర్, అజయ్, వినయ్, గోపి, సాయి, వీరబాబు, కిశోర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.